# గిరిజన రైతులను విడుదల చేయాలి

## బంజారా సంఘం నాయకులు



**భీమ్‌గల్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):** బాల్కొండ నియోజకవర్గ బంజార సేవా సంఘం నాయకులు బాదవత్ శర్మ నాయక్ భీమ్‌గల్ మండల అధ్యక్షులు, కమ్మర్ పల్లి మండల అధ్యక్షులు మాలవత్ ప్రకాష్ నాయక్, దేగావత్ తిరుపతి నాయక్ రుద్రాంగి మండల అధ్యక్షులు, రామవత్ తుక్కాజీ నాయక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లగ చర్ల లో అక్రమ ఆర్ధ రాత్రి ఆరేస్టును,గిరిజన మహిళలపై చేసిన అఘాయిత్యాలను తివ్రంగా ఖండిస్తన్నాము..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో గిరిజన మహిళలు ఏ విధంగా ఆవేదన చెందుతున్నారో వాళ్ల మాట ల్లోనే ఇంత ఘోరమా? ఎం పాప చేసిన్రు...మీకు ఓట్లు వేయ డమే పాపం అనుకుంటున్నాము.కాంగ్రేస్ ప్రభుత్వం ఎర్పడా నికి గిరిజనుల ఓట్లే ముఖ్యమైనాయి అబ్బద్ధపు హామీలు నిజం అనుకున్నారు మా గిరిజన సోధరులు. దశాబ్దాల పాటు ఇదే భూమిపై ఆధారపడి బతుకుతున్న. గిరిజనుల భూములు లక్కో వడం ఎమిటి.అర్ధరాత్రి వచ్చి పోలీసులు ఏ విధంగా అరెస్ట్ చేస్తూ లైంగిక దాడులు, శారీరకంగా ఎలా హింసి స్తారు....అసలు మనుషులేనా? క్రూర మృగాల్లాగ వ్యవహ రిస్తారా అని మండి పడ్డారు....బాద్యులైన పోలిసులపై చర్య తీసుకోని సర్వీసునుండి రమోల్ చేసి ఎస్సి ఎస్టి య్యాక్టు కేసూ నమోదు చేయాలి.. కొడంగల్‌లో ఓటు వేసి నిన్ను ముఖ్య మంత్రి చేసినందుకు మమ్మల్ని అర్థరాత్రి కరెంట్ తీసేసి అరెస్ట్ చేస్తావా ? ఇంట్లో మగవాళ్లను, మహిళలను ,పిల్లలను బూటు కాళ్ళతో తన్నుతుఅరెస్ట్ చేస్తర.?చాల భాధ కరమైన సంఘటన. గర్భిణీ అయిన జ్యోతి అనే మహిళ భర్తను దారుణంగా కొట్టి అరెస్ట్ చేశారు.ఇది రేవంత్ రెడ్డి సర్కార్ చేసిన అఘాయి త్యాలను మానవహక్కుల కమీషన్, ఎస్సీ, ఎస్టీ కమీషన్, మహి ళా కమీషన్‌ను కూడ తప్పు బట్టింది.భూములు ఇవ్వకుంటే మీరు ఏ విధంగా భూములు ఇవ్వరో చూస్తామంటూ బేదరిం చారు...ఇదేన ప్రజా పాలనా..? మీ అల్లుడి కోసం పెట్టే ఫార్మా కంపెనీ కోసం మా గిరిజనులు భూములు కోల్పోవాలా? అని మేం ప్రశ్నిస్తున్నాం దినికి జవాబు చేప్పు...పోలీసులు తాగి వచ్చి ఆడ పిల్లలపై అసభ్యంగా ప్రవర్తించారు. ఆడపిల్లలను కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారనిఅడుగుతున్నాము రైతు లను కొట్టిన, మహిళలపై అసభ్యంగాప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలంటూ ఆవేదనతో కోరుతున్నాము. ముఖ్య మంత్రి సోదరుడు ఏ విధంగా బెదిరింపులకు పాల్పడుతున్నాడో కూడా కళకకు గట్టినట్లు విడియో క్లిప్పొలో ఉన్నాయి. తెలం గాణలో గిరిజనులపై రేవంత్ సర్కార్ దమనకాండ ప్రదర్శి స్తుంది.... పేద, గిరిజన రైతుల భూములను రేవంత్ రెడ్డి అక్ర మంగా గుంజుకుంటున్నాడు. తెలంగాణలో గిరిజనులపై అరాచకాలు జరుగుతున్నాయి.అక్రమంగా ఆరేస్టు చేసిన గిరి జన రైతులను బేషరతుగా విడుదల చేయాలి లేని యెడల రాష్ట్ర మంత అన్ని గిరిజన సంఘాలు ఎకమై అందోళన చేపడ తాము...ఈ కార్యక్రమంలో బంజార సేవా సంఘం నాయ కులు భూక్య బాబులాల్ నాయక్, వేంకటేష్ నాయక్, సంతోష్ నాయక్, ఎంజీ నాయక్,ప్రకాష్ నాయక్, జై రామ్ శ్రీనివాస్, నాయక్, జబ్రు నాయక్ బంజారా నాయకులు పాల్గోన్నారు.

# కొనసాగుతున్న సమగ్ర సర్వే



**ఆర్మూర్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 14వ వార్డు జిరాయత్ నగర్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సర్వేను ఏన్యుమరేటర్లు జి.అశోక్, సి ఓ శాబాజ్ అహ్మద్, బిల్ కలెక్టర్లు దినేష్, సాబీర్ ఖాన్ లు నిర్వహించారు.

# సమగ్ర కుటుంబ సర్వే తనిఖీ



**ఆర్మూర్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం కోమన్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను మంగళవారం రోజు సూపర్వైజర్ పింజ రాజా గంగారాం, తనిఖీ చేశారు. నేటి వరకు 523 కుటుంబాలకు గానూ 489 కుటుంబాల సర్వే పూర్తి చేశారు. ఈ సర్వేలో గ్రామ పంచాయతీ సెక్రటరీ నవీన్, ఎనుమరెటర్లు రమేష్, జ్యోతి, కరోబర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి



**బోథ్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):** వివేకానంద పాఠశాలలో రాణి లక్ష్మీ బాయి జయంతి ఘనంగా జరిగింది. ఝాన్సీ లక్ష్మీ బాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించటం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఓరుగంటి ఇస్తారి మాట్లాడుతూ బ్రిటిష్ వారిపై పోరాడిన తొలితరం మహిళా స్వాతంత్య సమరయోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి అని,వారి స్వాతంత్ర్య పోరాట ప్రతిమ ప్రతీ మహిళకు ఆదర్శప్రాయమన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు కృష్ణ చైతన్య,కోస్మెట్ శుద్దోధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోథ్ గురుకుల పాఠశాలలో స్వయం పాలన



**బోథ్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):** బోథ్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలికలు బోథ్ లో మంగళవారం సెల్ఫ్ గవర్నమెంట్ డే వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కే.పోశెట్టి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశానికి చేసిన సేవలు గురించి విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలిఅంటే లక్ష్యసాధనతో చదవాలని అన్నారు. బోథ్ గురుకులం రాష్ట్రంలోనే మంచి కళాశాలని మునుముందు ఇంకా కళశాలకు మంచి పేరు తీసుకొనిరావాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జి.సంగీత మాట్లాడుతూ బోథ్ ప్రాంత బిడ్డగా పాఠశాలను ఉన్నతంగా రాష్ట్రంలోనే మంచి కళాశాలగా రూపొందించేలా కృషి చేస్తా అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లత, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ మాధవి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# మోటార్ సైకిల్‌పై నుంచి పడి మహిళ మృతి

**మర్కుక్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):** ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ నుండి జారీ పడి మహిళా మృతి చెందిన సంఘటన మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాలు ప్రకారం మంగళవారం ఉదయం మోటార్ సైకిల్ పై గజ్వేల్ వెలుతుండగా మార్గమధ్యలో మోటర్ సైకిల్ పైనుండి అదుపుతప్పి కింద పడిపోయింది వెంటనే గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతి చెందిన మహిళ కళ్లను కుటుంబ సభ్యులు దానం చేశారు.



# సర్వేను త్వరగా పూర్తి చేయాలి

## - అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి



**జుక్కల్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను త్వరగా పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) డి శ్రీనివాస్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. మంగళవారం మద్నూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ , ఎంపీడీవో, ఎంపీవో లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే ద్వారా వచ్చిన సమాచారాన్ని వెంట వెంటనే కంప్యూటర్ లో నమోదు చేయించాలని ఆదేశించారు. ఆన్లైన్ చేసే ఆపరేటర్లకు ఇప్పటికే శిక్షణ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో పూర్తి అయిందన్నారు. కంప్యూటర్ లో నమోదు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశం లో తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో రాణి, ఎంపీవో నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జనకు ఇంటికొకరు రావాలి

## - జిల్లా మాల కో కన్వీనర్ నీరెడ్డి లక్ష్మణ్




**సిరికొండ, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):** సిరికొండ మండల కేంద్రంలో మాల సంఘంలో కరపత్రాల ఆవిష్కరణ జిల్లా మాల కో కన్వీనర్ నీరెడీ లక్ష్మణ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా జిల్ల మాల కో కన్వీనర్ లక్ష్మణ్ మట్లాడుతూ...సిరికొండ మండలంలో ఉన్న మాలలు అందరూ డిసెంబర్ 1/ 2024 రోజున హైదరాబాదులో జరిగే మాలల సింహగర్జనలో ఇంటికొకరు చొప్పున రావాలని అన్నారు. దళితులు సామాజిక ఆర్థిక స్వేచ్ఛ సమానత్వంతో ప్రతి ఒక్కరు జీవించాలని అనుక్షణం తపించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందుకే భారతదేశంలో ఉన్న 1267 షెడ్యూల్ కులాలను ఒక్క జాబితాలో సమూహంగా పేర్చి ఇతరులతో సమానంగా జీవించే స్థాయి కల్పించారు. దీనిని కొందరు వ్యతిరేకులు మనువాది అయినటువంటి భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీ మందకృష్ణ మాదిగ వంటి వ్యక్తిని అడ్డం పెట్టుకొని కలిసి ఉన్న వారిని విడదీయడం ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు. సుప్రీంకోర్టు రాష్ట్రాలకు ఇచ్చిన తీర్పును ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశం, రోడ్డుమీదికొచ్చింది అలాగే మన తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన సభకు ఇంటికి ఒకరు రావాలని సభను జయప్రదం చేయాలని మాలలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల కో కన్వీనర్ కన్వీనర్ నీదటి లక్ష్మణ్, కేష్ పల్లి రవి, పాశం కుమార్, సక్కి విజయ్ కుమార్, సిద్ధం రాజేందర్, తలారి హేమంత్, తలారి రాకేష్, లింగం, రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా సహకార వారోత్సవాలు

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



**భీమారం, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):** భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహకార అధికారి బి సంజీవరెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఈర్ల శంకర్, తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం గౌరవ అధ్యక్షులు సందన వేణి మహేంద్ర నాథ్ యాదవ్ ,వన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి, హాజరై ఏడు రంగుల జెండా ఎగరవేసి సహకార గీతం లో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలు, సహకార సంఘాల బలోపేతం చేసిన సొసైటీ అధ్యక్షులకు అవార్డ్స్ ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు బత్తుల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర సలహాదారు బేరి రామచందర్ యాదవ్ , అక్కల మధుకర్ యాదవ్, భీమారం మండల నాయకులు కట్కూరి ప్రకాశ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి భూక్య తిరుమల లక్ష్మణ్, పున్నం చందు,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మండే మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ,గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్,గాదన వేణి మహేష్ యాదవ్, పల్లంలో సదానందం యాదవ్,గట్టు మహేష్ యాదవ్, సత్తన్న యాదవ్,కాటవీన మహేష్ యాదవ్,కనగంటి సంపత్, చిర్రం పోచన్న, కొమ్ము రాజశేఖర యాదవ్,మహేందర్ యాదవ్, మల్లేష్ ముదిగిరి కొమురయ్య, గట్టన్న యాదవ్ పాల్గొన్నారు.

# వైద్య కళాశాలను పరిశీలించిన కలెక్టర్



**మెదక్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):** మెదక్ వైద్య కళాశాలలో పారా మెడికల్ డిప్లొమా ఇన్ ల్యాబ్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ అనస్తీసియా టెక్నీషియన్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను కౌన్సిలింగ్ ద్వారా రిక్రూట్మెంట్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి వైద్య కళాశాల, పారా మెడికల్ సిబ్బంది నియామకం,మరియు నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు భవనము సమకూర్చు టపై సంబంధిత వైద్య కళాశాలను, నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు సంబంధించిన భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముందుగా వైద్య కళాశాలలో ల్యాబ్స్ ను పరిశీలించి ఎలక్ట్రికల్ వర్క్ త్వరితగతిన పూర్తి చేయాలని, హాస్టల్స్ లో మరుగుదొడ్లు ఇంకా మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ తాగునీరు వైద్య కళాశాలకు వచ్చేలా చూడాలని సూపర్డెంట్ అభ్యర్థన మేరకు మిషన్ భగీరథ అధికారులతో సంప్రదించి సమస్త పరిష్కరించే విధంగా చూస్తామని చెప్పారు.

నర్సింగ్ కాలేజ్ ఏర్పాటుకు భవ నాన్ని సమకూర్చుటలో భాగంగా బిల్డింగ్ ఓనర్ తో సంప్రదించి చర్యలు చేపడతామన్నారు. నర్సింగ్ స్టూడెంట్స్ జాయిన్ అవుతున్నారని డిసెంబర్ నాటికి క్లాసులు ప్రారంభించాల్సి ఉందని అన్నారు. వైద్య కళాశాలలో పారా మెడికల్ సిబ్బంది గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్నారని ఈనెల 25 లోపు కౌన్సిలింగ్ నిర్వహించి రిక్రూట్మెంట్ చేయాలని సంబంధిత సూపరిండెంట్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

**బోథ్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):** బోథ్ నియోజకవర్గ కేంద్రం లో భారత మాజీ ప్రధాని ఉక్కుమహిళా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగయ్య, గొర్ల రాజు యాదవ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కుర్మే మహేందర్, మెరుగు బొజన్న, నారాయణ రైతులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఇందిర చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ప్రధానిగా ఆమె తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలు దేశాభివృద్ధికి దోహదం చేశాయని, గరీబి హటావో అనే నినాదంతో పేదరికాన్ని తొలగించండి దేశాన్ని రక్షిం చండి అనే పిలుపునిచ్చి పేద ప్రజలకు అండగా నిలిచిన గొప్ప నాయకురాలు ఇంది రాగాంధీ చూయించిన బాటలో పయనిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు తెలంగాణ లో ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చి ప్రజా పాలన సాగిస్తున్నారని ఇందిరమ్మ పాలనను ఆదర్శంగా తీసుకొని ఇప్పటికి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు.



# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం విధ్వంసం

## బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):**
అధికారంలోకి వచ్చిన పది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. మూసి, హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు హామీలు ఇవ్వడం తర్వాత విస్మరించడం కాంగ్రెస్ నైజమని విమర్శించారు. ఇంత చేసి కూడా మహా రాష్ట్రకి వెళ్లి అబద్దాలు చెబుతున్నారని, తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని చెప్పటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లయినా సరే ఆరు గ్యారెంటీల అమలుపై అడుగుదామని, ఏ ఒక్కరైనా నెరవేరాయని సమర్థించినా తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మంత్రులే సీఎం పదవిపై కన్నేశారని ఆరోపించారు. మొదట మీ పార్టీ వ్యవహారాలపై దఅష్టి సారించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు సూచించారు. ఇటీవల సంగారెడ్డిలో తమ పార్టీపై కుమార్ గౌడ్ అహంకారపు మాటలు మాట్లాడారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లోపు బీఆర్ఎస్ ఖాళీ అవుతుందంటూ చిలక జోస్యం చెప్పారన్నారు. మా పార్టీని పోగొట్టే అంత దమ్ము ఎవరికీ లేదన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరిని కదిలించిన కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారన్నారు. ఇటీవల ఓ సంస్థ సర్వే నిర్వహిస్తే దేశంలో ఏ పార్టీకి రానంత చెడ్డ పేరు కాంగ్రెస్ కు వచ్చిందని తేలిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తమ పదవులు ఎక్కడ పోతాయోనన్న భయంతో ఢిల్లీలో మూటలు అప్పజెబుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటారో లేరెనని తెలిపారు.



**దండు శేఖర్‌పై దాడిని ఖండిస్తున్నాం**
తమ నాయకుడు దండి శేఖర్‌పై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. పోలీసు యంత్రాంగం దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దీని వెనక కాంగ్రెస్ హస్తముందేమోనని తమకు అనుమానం కలుగుతుందని, ఈ కోణంలో దర్యాప్తు చేయాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్, నగరాధ్యక్షుడు కరిపె రాజు, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చొద్దు

### - ఏవో డాక్టర్ నాగేందర్ రెడ్డి



**మర్కుక్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):**
సిద్దిపేట జిల్లా మర్కుక్ రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ విస్తృత అధికారులతో పాటు పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి డాక్టర్ టి.నాగేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు రైతు వేదికల నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ఏర్పాటు చేసి రైతు నేస్తం ద్వారా ప్రతి మంగళవారం రైతులకు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై సంబంధిత శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని అందులో భాగంగానే మర్కుక్ రైతు వేదికలో ప్రతి మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులు వ్యవసాయ అభివృద్ధి పట్ల తీసుకోవాల్సిన చర్యలు గురించి అవగాహన కల్పిస్తారన్నారు. ముఖ్యంగా వరికొయ్యలను తగులబెట్టడం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయనీ నేలకు మేలు చేసే క్రిమి కీటకాలు నశించడమే కాకుండా భూమిలో సారం తగ్గిపోవడం వాయి కాలుష్యం పెరిగిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రజినీ కాంత్, విష్ణు వర్ధన్, మీనాక్షి, రైతులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో బంగారు అభరణాలు చోరీ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):**
నిజామాబాద్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో మంగళవారం చోరీ జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. నిజాంసాగర్ మండలం జక్కాపూర్ కు చెందిన ఓ మహిళ కాన్పు కోసం నిజామాబాద్ జిల్లా జనరల్ ఆస్పత్రికి వచ్చింది. డెలివరీ కోసం ఆపరేషన్ థియేటర్కు వెళ్లే ముందు మహిళ తన మూడు గ్రాముల బంగారు ఆభరణాలను తీసి పక్కన ఉంచింది. సర్జరీ అనంతరం వచ్చి చూడగా కనిపించలేదు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఒకటో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నేడు ప్రజా పాలన - ప్రజా విజయోత్సవం

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తైన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ సంబరాలలో భాగంగా బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సాయంత్రం 6.00 గంటలకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే అట్టహాసంగా ప్రజా కళా యాత్ర కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం రాజీవ్ గాంధీ ఆడిటోరియంను సందర్శించి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఆయా శాఖల వారీగా చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. రాష్ట్ర స్థాయి కళాకారుల బృందం హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పైన అంతడుపుల నాగరాజు బృందం ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. వేదికను అందంగా, ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేయాలని, అతిథులు, ఆహుతుల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతిబింబించేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కళాయాత్ర కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో పనిచేస్తూ విజయవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఆర్ఓ పద్మశ్రీ, తహసీల్దార్ బాలరా ఉన్నారు.



## ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**సిరికొండ, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):**
సిరికొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బాకారం రవి ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్ర గాంధీ చిత్రపటానికి పూలమాలను అలంకరించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మండల అధ్యక్షులు బాకారం రవి మాట్లాడుతూ.... ఇందిరా గాంధీ దేశానికి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ఇందిరాగాంధీ మహిళలందరికీ స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాకారం రవి, ఎర్రన్న, రాజారెడ్డి, నర్సారెడ్డి, మహేందర్ రెడ్డి, మైపాల్, శోభన్, దిగంబర్ , నర్సింగ్, రమేష్, శ్రీనివాస్ తదితర గ్రామ మండల కాంగ్రెస్ కార్యకర్తను పాల్గొన్నారు.

# 26న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

## సంయుక్త కిసాన్ మోర్చా, ఆల్ ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాల పిలుపు

**మెదక్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):**
కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక,రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల నవంబర్ 26 నాడు దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, ఆల్ ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాలు, వృత్తి సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా మెదక్ జిల్లాలో కూడా నిర్వహించడం జరుగుతుందని, కార్మిక, రైతు, వృత్తి సంఘాలు ఆధ్వర్యంలో మంగళవారం మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. మల్లేశం మాట్లాడుతూ.. 2019 సంవత్సరంలో రైతులపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 2019 నవంబర్ లో ప్రారంభమైనటువంటి రైతుల ఢిల్లీ పోరాటం 2020 నవంబర్ వరకు కొనసాగిందన్నారు. చివరగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రైతుల నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్టు పార్లమెంటులో ప్రకటించింద న్నారు. అప్పటి నుంచి వరుసగా ప్రతి సంవత్సరం నవంబర్ 26 తేదీ నాడు కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రజా, కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుందన్నారు. ఈసారి కూడా నవంబర్ 26 తేదీన కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, ఆల్ ట్రేడ్ ప్లాట్ఫారం యూనియన్లు, రైతు సంఘాలు ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని మెదక్ జిల్లాలో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కార్మికులకు కనీస వేతనం 26,000 నిర్ణయించాలని, అసంఘటితర కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ఉపాధి హామీ కూలీలకు 600 రూపాయల వేతనం నిర్ణయిస్తూ 200 దినాలు పెంచాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, డిమాండ్ చేస్తూ నవంబర్ 26 తేదీన దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలో కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. పారిశ్రామిక కార్మికులు పనిచేస్తున్న స్థలంలోని నిరసన కార్యక్ర మాలు చేయాలని ఇతర రంగాల కార్మికులు పని ప్రదేశాలలోనే నిరసన తెలుపాలన్నారు. మెదక్ జిల్లాలో ఉన్న కార్మిక వర్గానికి, వ్యవసాయ కూలీలకు, రైతాంగానికి, వృత్తిదారులందరికి కూడా ఆల్ ట్రేడ్ యూనియన్లు మరియు రైతు, వృత్తి సంఘాలు ఈ నవం బర్ 26న నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, కార్మికులు, కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బసవరాజు, యేసయ్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం, రైతు సంఘం జిల్లా నాయకులు గౌరీ, వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి లచ్చ గౌడ్, నాయకులు నాగమణి, రాములు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## 8 వారాలు పూర్తి



**భీంగల్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):**
భీంగల్ మున్సిపాలిటీ కేంద్రం బడా భీంగల్ చౌరస్తా వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయ మందిరంలో ప్రతి మంగళవారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు హనుమాన్ చాలీసా పారాయణం మంగళవారంతో 8 వారాలు పూర్తయినట్లు ఆలయ అర్చకులు రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి సన్నిధిలో చాలీసా చదువడం సంతోషంగా ఉందన్నారు.

## విద్యార్థులకు పార్ట్ టు పుస్తకాల పంపిణీ



**ఉప్పునుంతల, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):**
నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలోని మండల రిసోర్స్ కార్యాలయంలో మండల విద్యాధికారి చంద్రశేఖర్ చేతుల మీదుగా మంగళవారం విద్యార్థులకు పార్ట్ టూ పుస్తకాలను పంపిణీ చేశారు. కానీ ఇంగ్లీష్ మీడియం పదవ తరగతి విద్యార్థులకు అభ్యాస దీపికలో ఇవ్వలేదని సంబంధిత అధికారులు త్వరగా అందజేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాధికారితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు గోపి, చందు నాయక్, కేశవరావు, తిరుపతి, మండల వనరుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి



**జుక్కల్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):**
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం ఝాన్సీ లక్ష్మీబాయి వీరగాథను స్మరించుకుంటూ దీరవనితకు ఘన నివాళులర్పిస్తూ మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బిచ్కుంద శాఖ ఆధ్వర్యంలో పలు బాలికల పాఠశాలలకు కళాశాలలకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా 1998లో కట్టిన ఏబీవీపీ గద్దె అనివార్య కారణాలవల్ల కూలిపోవడం వల్ల తిరిగి పునర్నిర్మించడం జరిగినది ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా ఏబీవీపీ నూతన గద్య ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిచ్కుంద ఎస్ఐ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా పూర్వ ఏబీవీపీ కార్యకర్త అంబల్వూర్ రాజు, ఈ కార్యక్రమానికి వక్తగా సరూప రాణి, ఏబీవీపీ ముప్పిడి వెంకట్, పూర్వ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శెట్టిపల్లి విష్ణు, ఏబీవీపీ సీనియర్ కార్యకర్త గాలిని విటల్, ఏబీవీపీ మహిళా కన్వీనర్ నగర కార్యదర్శి విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**జుక్కల్, నవంబర్ 19 (ప్రజా శంఖారావం):**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు. మంగళవారం పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు చైర్మన్ మనోజ్ కుమార్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మరియు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలే పాలకులుగా రైతులే రాజులుగా రైతుల శ్రేయస్సు కోసం ఎన్నికైన మరుక్షణం నుండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పనిచేస్తు న్నామని తెలిపారు.త్వరలో నిజాంసాగర్ ప్రాజెక్ట్ వద్ద పర్యాటక కేంద్రం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నియోజక వర్గంలోని మండలాలకు నిజాంసాగర్ నుంచి సాగు నీరు అందేలా చూస్తామన్నారు. దీనికోసం నాగమడుగు ఎత్తిపోతల పథకం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమ్య, విండో చైర్మన్లు శపథంరెడ్డి, సాయిరెడ్డి,శ్రీనివాస్ పటేల్ నాగిరెడ్డి, నాయకులు ఏలే మల్లికార్జున్, రవీందర్ రెడ్డి, జంబి హనుమన్లు, ఇమ్రోస్, గుర్రపు శ్రీనివాస్, రామ్ రెడ్డి, మురళీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

